ప్రజాశక్తి

ఆదివారం 8 జూన్ 2025 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

'శాతవాహన' కూల్చివేతపై నిరసన

- పోలీసుల వైఖరితో ఉద్రిక్తత
- ఆందోళనకారులు, పోలీసులకు మధ్య తోపులాట
- కళాశాలలోకి వెళ్లేందుకు ఆందోళనకారుల యత్నం
- ప్రైవేటు వ్యక్తుల ఫ్లెక్సీలు చించివేత
- ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నిర్వహించాలని డిమాండ్

కబ్జాదారులు విజయవాడ శాతవాహన కళాశాల భవనాలను ఇష్టారాజ్యంగా అర్థరాత్రి సమయంలో బుల్డోజర్లతో కూల్చివేసి స్థలాన్ని ఆక్రమించడాన్ని నిరసిస్తూ శనివారం సిపిఎం తలపెట్టిన ధర్నా కార్యక్రమం పోలీసుల అత్యుత్సాహంతో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఆ కళాశాలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని నిర్వహించాలని ఆందోళనకారులు డిమాండ్ చేయగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, కళాశాల పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు... పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో తోపులాటలు, పెనుగులాటలు జరిగాయి. ఎంతో కాలంగా వివాదాస్పదంగా ఉన్న శాతవాహన కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని స్వయంగా ప్రభుత్వమే నిర్వహించాలని ఆ కళాశాలకు చెందిన పలువురు పూర్వ విద్యార్థులు కోరారు. కళాశాల కూల్చివేత ఘటనకు నిరసనగా జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాటాడారు. శాతవాహన కళాశాలను కూల్చివేయడం అత్యంత బాధాకరమని, దారుణమని అన్నారు. తమతోపాటు ఎంతో మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఈ కళాశాలలోనే చదువుకున్నారని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దష్ట్యా తక్షణమే పునర్నిర్మించి వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. త్వరలోనే పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణను రూపొందించుకుంటామని తెలిపారు.





కళాశాల గేటు వద్ద ఆందోళన నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, డి.కాశీనాథ్‌తో పోలీసుల వాగ్వాదం; కళాశాల గోడ ఎక్కి ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చించివేస్తున్న ఆందోళనకారులు (పైన)

(పూర్తి వివరాలు మెయిన్ పేజీలో)



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ, [illegible]లో కెపి.సారథి, కొల్లు రవీంద్ర

పర్యాటక రంగ అభివృద్ధితోనే

రాష్ట్రాభివృద్ధి సాధ్యం

బీచ్ ఫెస్టివల్‌లో మంత్రులు నారాయణ, పార్థసారథి

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : పర్యాటక రంగ అభివద్ధితోనే రాష్ట్రాభివద్ధి సాధ్యపడుతుందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, గహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. మసులా బీచ్ పెస్టివల్‌ను శనివారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ పర్యాటక రంగం అభివద్ధి జరిగితేనే రాష్ట్రాభివద్ధి సాధ్య పడుతుందని, తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. సింగపూర్ లాంటి దేశాల ఆర్థిక అభివృద్ధి (మిగతా 2లో)

లబ్ధిదారుల ప'రేషాన్'

- రేషన్ షాపుల వద్ద రాత్రి సమయాల్లోనూ క్యూ
- పిల్లాపాపలతో మహిళల అవస్థలు

ప్రజాశక్తి - నందిగామ : రాత్రి సమయం వరకూ క్యూలో నిలబడినా రేషన్ బియ్యం అందక కార్డుదారులు అవస్థలు పడుతున్నారు. రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో క్యూ కడుతున్నా రేషన్ అందక ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రయినా రేషన్ బియ్యం అందకే అక్కడే పిల్లా పాపలతో పడిగాపులు పడుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ దుకాణాల వద్ద రేషన్ బియ్యం సక్రమంగా అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్నిచోట్ల కంది పప్పు ఇవ్వడంలేదు. పంచదార మొక్కుబడిగా పంపిణీ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ బియ్యం పంపిణీ చేసే పద్ధతిని రద్దు చేసింది. జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ దుకాణాలు వద్ద రేషన్ తీసుకోవాలని నిబంధన పెట్టడంతో లబ్ధిదారులు తీవ్ర (మిగతా 2లో)



నందిగామలో రాత్రి సమయాల బారులు తీరిన మహిళలు

యోగాభ్యాసంతో మానసిక వికాసం : లక్ష్మీశ


ప్రజాశక్తి-విజయవాడ : యోగాభ్యాసంతో మానసిక వికాసం సొంతమవుతుందని.. ప్రతిఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల్లో పాల్గొని యోగాసనాల సాధనను నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర సాకారం దిశగా వడివడిగా అడుగులేస్తూ ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటోందన్నారు. 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్ సరళ యోగాను రోజూ ఆచరిస్తూ జీవితాంతం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండొచ్చని.. ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగంచేసే లక్ష్యంతోనే థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. ఇందులో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లాలో ఇప్పటికే గాంధీ హిల్, పవిత్ర సంగమం పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

పెడన నియోజకవర్గ ముస్లీం సోదర, సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు



బక్రీద్ పర్వదినాన ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన పెడన నియోజకవర్గం ముస్లీం సోదర సోదరీమణుల తరఫున మన ఎంఎల్ఎ శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారికి ధన్యవాదాలు...

మీ
మొహమ్మద్ హాజీ హుస్సేన్
Ex. ఆర్మీ



మహాబాషా గారి స్మృతులు పంచుకుందాం... రండి!

8-6-2025 ఆదివారం సాయంత్రం 4 గం॥లకు
క్రాంతి హైస్కూల్ ప్రాంగణం, కొండపల్లి

శ్రీ విఠపు బాలసుబ్రమణ్యం, Ex. MLC
జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి
శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు, Ex. MLC
జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు
డా॥ ఎం.గేయానంద్, Ex. MLC
జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ నజీఫ్ పాషా Secretary & Correspondent
Dr. Jakir Hussain College Management Committee
శ్రీ అబ్దుల్ మతీన్ MAA State Gen. Secretary
& Member Dr. Jakir Hussain College Management Committee
శ్రీ అబ్దుల్ ఖుద్దూస్ బాషా
President, Vijayawada Bar Association
& Member Dr. Jakir Hussain College Management Committee
ఇంకా ఇతర పెద్దలు, నాయకులు పాల్గొనెదరు.

శ్రీమతి పెట్ల పార్వతి మోమెరియల్ ట్రస్ట్, కొండపల్లి.
డాక్టర్ మామిడి సీతారామారావు
డాక్టర్ మామిడి రత్న మోహనరావు
వెనిగళ్ళ మురళీమోహన్
ఎస్.మస్తాన్ వలీ
ఎస్‌కె. జాఫర్ సాధీక్
అయిలాపురపు యల్లమందయ్య, అడ్వకేట్, కొండపల్లి.
ఎస్‌కె. సర్దార్ సాహెబ్
ఎస్.వి.ఎస్.ఎస్ ప్రసాద్
చేతన్ మురళీ
ఎస్ నాగరాజు

జనవిజ్ఞాన వేదిక
డా॥ జాకీర్ హుస్సేన్ కళాశాల



శాతవాహన కళాశాల కూల్చివేత సరికాదు

ఎంఎల్ఎ బొండా ఉమా

ప్రజాశక్తి-విజయవాడ : విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేసే శాతవాహన కళాశాల కూల్చివేత ఘటన సరైన చర్య కాదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. కూల్చివేతకు గురైన శాతవాహన కళాశాలను ఎమ్మెల్యే బొండా ఉమా శనివారం సందర్శించి, అక్కడ పరిస్థితిని పరిశీలించారు. ప్రైవేటు వ్యక్తులు కళాశాల గేటుపై రాసిన పదాలకు తెల్ల పెయింట్ వేసి కనిపించకుండా చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బొండా మాట్లాడుతూ ఈ కళాశాలలో 1969 నుండి పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు విద్యనభ్యశించారని అన్నారు. కళాశాల స్థలంపై ఎప్పటి నుండో వివాదం నడుస్తోంది. దీనిలో ఒక ఎకరం 66 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందని, కళాశాలకు అనుకూలంగా గతంలో హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చిందన్నారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న వ్యక్తి దగ్గర నుండి తప్పుడు అఫిడవిట్ తీసుకుని, ధూళిపాళ్ల శ్రీకాంత్ అనే వ్యక్తి రౌడీలతో కలిసి వాచ్‌మెన్‌పై దాడి చేసి కళాశాలను ధ్వంసం చేయడం దారుణమన్నారు. డిజిపి పేరును ఉపయోగించుకుని అరాచకం సష్టించి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. కళాశాల కరస్పాండెంట్ రామ సత్యనారాయణ మాట్లాడుతూ తెల్లవారుజామున 2 గంటల సమయంలో సుమారు 30 మంది కళాశాల భవనాలను ధ్వంసం చేశారని తెలిపారు. ఈఘటపై పోలీసులను ఆశ్రయించినట్లు చెప్పారు. కళాశాలను ధ్వంసం చేసేందుకు వాడిన వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. 10 రోజుల క్రితం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌ను కిడ్నాప్ చేశారన్నారు. కళాశాల స్థలం విషయంలో దిగువ కోర్టుల నుండి సుప్రీం కోర్టు వరకు వెళ్ళామన్నారు. తమకు ఎటువంటి సమాచారం లేకుండా అర్ధరాత్రి సమయంలో కళాశాలను ధ్వంసం చేశారన్నారు. కళాశాల వాచ్‌మన్ విజయరాజు మాట్లాడారు.

విచారించి చర్యలు చేపట్టాలి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా విజయవాడ శాతవాహన కళాశాలను కూల్చివేసిన ఘటనపై విచారణ చేసి, సదరు కబ్జాకోరులపై తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆక్రమణలకు, కబ్జాలకు గురౌతున్న ప్రభుత్వ విద్యాలయాలను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావుతో కలిసి రామకృష్ణ విజయవాడ శాతవాహన కళాశాల కూల్చివేత ఘటనను శనివారం పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

'మా మంచి మాస్టారు మహబాషా

నేడు సంస్మరణ సభ



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జన విజ్ఞాన వేదిక ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ అధ్యక్షులు, జాకీర్ హుస్సేన్ కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ ఎస్.మహబాషా 'మా మంచి మాస్టారు'గా గుర్తింపుపొందారు. కష్ణాజిల్లా కంచికచర్లలో ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మహబాషా....మధ్యప్రదేశ్‌లోని భోపాల్ విశ్వవిద్యాలయంలో ఎంఎస్‌సి పూర్తి చేశారు. వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. ఎన్నో సాంఘిక, సామాజిక, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. విద్య ప్రాధాన్యతను విద్యార్థుల్లోనూ, నిరక్షరాస్యుల్లోనూ బలంగా తీసుకువెళ్లారు. రోజూ రాత్రి సమయంలో సైకిల్‌పై సమీప గ్రామాలకు వెళ్లి వయోజన విద్యపై అవగాహన కల్పించేవారు. ఆయన కషిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తించి గౌరవించింది. మహోన్నత వ్యక్తిత్వం, చెదరని చిరునవ్వు, చెరగని ఆత్మవిశ్వాసం, మానవతా దక్పథం, వినమ్రతతో కూడిన ఆయన మాట తీరు అందరినీ ఆకుట్టుకునేది. తెలుగు భాష అభ్యున్నతికి కృషి చేశారు. అధికార భాష సంఘం సభ్యులుగా సుమారు నాలుగేళ్ల సేవలందించారు. ప్రజను మూఢనమ్మకాలు బారి నుండి రక్షించి విజ్ఞాన వైపు నడిపించడానికి జన విజ్ఞాన వేదికకు వేదికగా చేసుకున్నారు. సభ్యునిగా చేరి జిల్లా అధ్యక్షుని స్థాయి వరకూ ఎదిగారు. జెవివి ద్వారా ఎన్నో విద్యాసంస్థల్లో అనేక అంశాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహణలో ఆయన పాత్ర మరువలేనిది. 1995 నుంచి 2024 వరకు ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించారు. వేలాది మంది విద్యార్థినీ విద్యార్థుల్లో 'మా మంచి మాస్టారు'గా గుర్తింపు పొందారు. 2002లో ఇబ్రహీంపట్నం మండలంలో ఎయిడ్స్ నివారణపై ఎన్ఎస్ఎస్ బృందాలు, తోటి అధ్యాపకుల సహకారంతో ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామాల్లో పారిశుధ్యం మెరుగదలకు ఎన్నో కార్యక్రమాలు చేశారు. కష్ణాజిల్లా కలెక్టర్ నుంచి పలుమార్లు ప్రతిభ అవార్డులు అందుకున్నారు. ఎన్నోసార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. షేక్ హలీమబీ, షేక్ ఇబ్రహీం దంపతులకు 1957లో జన్మించిన మహబాషా ఈ ఏడాది మే 12న తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, అక్తర్ బేగం, కుమారుడు షేక్ సమీర్, కోడలు రబియా ఫాతిమా, కూతురు షేక్ రేష్మా, అల్లుడు అబ్దుల్ మునఫ్ షేక్, మనవళు,, మనవరాళ్లు ఉన్నారు.

నేడు సంస్మరణ సభ

జెవివి కొండపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు హీంపట్నం మండలం కొండపల్లిలోని క్రాంతి హైస్కూల్‌లో ఎస్.మహబషా సంస్మరణ సభ జరుగుతుంది. ఈ సభలో జెవివి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్‌సి విఠపు బాల సుబ్రహ్మణ్యం, జెవివి రాష్ట్ర అధ్యక్షులు ఎం.గేయానంద్, మాజీ పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, జెవివి రాష్ట్ర, జిల్లా నాయకులు, డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల యాజమాన్య ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన మేధావులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొంటారు.



సిపిఎం నాయకులు చింతలకు మాతృ వియోగం

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ సభ్యులు, కెవిపిఎస్ సెంట్రల్ సిటీ కార్యదర్శి చింతల శ్రీనివాస్ మాతృమూర్తి చింతల భారతి (82) శనివారం మృతిచెందారు. వృద్ధాప్యం కారణంగా వచ్చిన అనారోగ్య సమస్యలతో ఆమె మరణించారు. ఆమెకు ముగ్గురు కుమారులు చింతల శ్రీనివాస్, చింతల రమేష్, చింతల కిషోర్, ఇద్దరు కుమార్తెలు బి.రాజేశ్వరి, బి.విజయలక్ష్మి ఉన్నారు. చింతల శ్రీనివాస్ భార్య చింతల అరుణ సిపిఎం 61వ డివిజన్ మహిళా శాఖ కార్యదర్శిగా ఉన్నారు. ఆమె భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.శ్రీదేవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్, సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఇంకా సిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు, టి.ప్రవీణ్, కెవిపిఎస్ జిల్లా నాయకులు జి.క్రాంతి తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.

జూలై 9 సార్వత్రిక సమ్మె విజయవంతానికి కృషి : సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ : కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. విజయవాడ రాణిగారి తోటలో గల కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన సిఐటియు ఎన్టీఆర్ జిల్లా విస్తత సమావేశం జరిగింది. సమావేశంలో అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను కాలరాసేందుకే లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ శ్రీనివాస్ సమ్మె జయప్రదం కోసం చేపట్టాల్సిన కర్తవ్యాల గురించి వివరించారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి నరసింహారావు, డి.కాశీనాథ్, కె.దుర్గారావు, ఎన్.సిహెచ్.సుప్రజ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, MACHILIPATNAM
I.P. NO. 2/2025

Between :
Kondapalli Naga Veera Brahmam .... Petitioner
And
1) Chalamalasetti Ganesh (Debtor) S/o Sobhana Chalam, R/o D.No. 20/429, Chilakalapudi, Machilipatnam.
2) Adapa Raghavendra Prasad, S/o Krishna Mohana Rao, R/o D.No. 24/397, Buttaipet, Machilipatnam. .... Respondents

పై నెంబరు ఐ.పి.లో శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం జనరల్ నోటీసులు అమలు నిమిత్తం ది. 20-6-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల పై కోర్టువారి యెదుట ది.20-6-2025 ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు
K.N.Anjaneyulu
D. Lakshmana Swamy,
Advocate,
Machilipatnam.
Cell No. 9989 599 090

మచిలీపట్నం.
ది.7-6-2025

In the Court of the XIV Addl. District Judge At Vijayawada
EA No. 13/2019 in EP No. 84/2012 in OS No. 54/2011

Between:
Chirala Seetha Mahalakhsmi
W/o. Srinivasa Reddy
R/o. Pathanandayapalem
Karlapalem Mandal, Bapatla Taluka
Guntur District --- DHR
AND
Akunuru Durga Bhavani
W/o. Ananda Krishna Rao
R/o. D.No. 20-06-239,
Ayodhya Nagar
Vijayawada --- JDR

పైన తెలిపిన పిటీషన్ ఐ.ఏ.నెం. 13/2019 ఇన్ ఇ.పి.నెం. 84/2012 ఇన్ ఓ.ఎస్.నెం. 54/2011లోని ఉత్తర్వుల ప్రకారం అందులోని ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 18-06-2025న వాయిదా అయివున్నది. కావున మీరు గాని, మీ తరపు న్యాయవాది గాని సదరు వాయిదా రోజు ఉదయం గం. 10.30 ని॥లకు సదరు కోర్టుకు హాజరు కావలసినదిగా మీకు తెలియజేయడమైనది. మీరు ఆ రోజు కోర్టుకు హాజరు అవ్వనియెడల మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానము చేయగలరు.

ఇట్లు
చిగులూరి కృష్ణారావు
పిటీషనర్ తరపు న్యాయవాది
విజయవాడ. సెల్: 9849954466
వాయిదా తేది: 18-06-2025

మొదటిపేజీ తరువాయి

లబ్ధిదారుల ప'రేషాన్'

ఇబ్బందులు పడుతున్నారు. నందిగామ మండలంలో 48 రేషన్‌షాపులు ఉన్నాయి. సుమారు 40వేల మందికిపైగా రేషన్ కార్డుదారులున్నారు. అయితే గత మూడు రోజుల నుండి సర్వర్ పనిచేయడం లేదని చెబుతూ లబ్ధిదారులకు బియ్యం ఇవ్వకుండా డీలర్లు పలుమార్లు తిప్పుకుంటున్నారు. కొంతమంది రేషన్ డీలర్లు... లబ్ధిదారుల వేలిముద్రలు సేకరించి బియ్యం లేవని చెబుతూ డబ్బులిచ్చి పంపుతున్నారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ ఇవ్వాలని రేషన్ షాపులు వద్ద నియమావళి బోర్డులు పెట్టినప్పటికీ కొంతమంది డీలర్లు సమయపాలన పాటించటం లేదు. దీంతో కార్డుదారులు అవస్థలు పడుతున్నారు. ఉచిత బియ్యం పథకానికి ప్రభుత్వం, రేషన్ డీలర్లు తూట్లు పొడుస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంపిణీ సమస్యలపై అధికారులకు ఫోన్ చేసినప్పటికీ స్విచ్చాఫ్ చేసుకుని మిన్నకుండి పోతున్నారని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగానే ఉండడంతో పంపిణీలో సమస్యలు తలెత్తున్నాయి.

పర్యాటక రంగ అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

అంతా పర్యాటక రంగంపైనే జరుగుతుందన్నారు. అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. ఎన్నో బీచ్ పెస్టివల్స్‌ను చూశానని, మచిలీపట్నం బీచ్ పెస్టివల్ లాంటిది ఇప్పటి వరకు చూడలేదని అన్నారు. మంత్రి సారథి మాట్లాడుతూ రాష్ట్రంలో సముద్ర తీర ప్రాంతం 974 కిలోమీటర్ల మేర ఉందని, పర్యాటక రంగం అభివద్ధికి దీనిని ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. మచిలీపట్నం నగరం అభివద్ధి చెందాలంటే పోర్టుతో పాటు పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మచిలీపట్నంను సిఆర్‌డిఎ పరిధిలోకి తీసుకువస్తే మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉందన్నారు.

ఆకట్టుకున్న సాంస్కతిక కార్యక్రమాలు

ప్రేక్షకులకు ఆద్యాంతం వినోదాన్ని పంచేందుకు శనివారం సాయంత్రం మంగినపూడి బీచ్ తీరంలో ఆహ్లాదకరంగా మసూల బీచ్ ఫెస్టివల్ సాంస్కతిక కార్యక్రమాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. యాంకర్ సౌమ్యరావు, సినీ సంగీత దర్శకుడు సాయి కార్తీక్ సంగీత విభావరి, సాంప్రదాయ నత్య ప్రదర్శనలు, జబర్దస్త్ టీమ్ హైపర్ ఆది, రైజింగ్ రాజు, వినోదిని స్కిట్లు, డాన్సులతో ప్రేక్షకులకు ఆద్యాంతం వినోదాన్ని పంచారు. రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, పి.నారాయణ, కె.పార్థసారథి, శాప్ చైర్మన్ రవి నాయుడు, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ప్రముఖ సినీ దర్శకులు మారుతి పాల్గొని సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. గాయకులు సినీ గీతాలను అద్భుతంగా ఆలపించి ప్రేక్షకుల్లో జోష్ నింపారు. కొత్త సినిమాల పాటలతో కుర్రకారును ఉర్రూతలూగించారు. మంగళగిరికి చెందిన శైలజా రామ్ నిత్యాలయం సాంప్రదాయ నత్య ప్రదర్శన, గుడివాడకు చెందిన డప్పు కళాకారుల నత్య ప్రదర్శన పిల్లలను, పెద్దలను అలరించాయి. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.కష్ణయ్య, కార్యక్రమ నోడల్ అధికారి, మెప్మా పీడి సాయిబాబు, కూటమి నాయకులు బండి రామకష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, చైర్మన్ గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

In the Court of Special Sessions Judge For Fast Tracking The Cases Relating To Atrocities Against Women Cum V Additional District and Sessions Judge, KHAMMAM
M.A.T.O.P. No. 208/ 2024

బిట్వీన్

1) వడ్డేపల్లి రాధా ... క్లెయిమ్ పిటిషనర్
మరియు
1) కంద్రకుండ నాగరాజు
2) కంద్రకుండ దుర్గ
3) చోళ్లా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ విజయవాడ, వీరి తరుపున వీరి బ్రాంచ్ మేనేజర్, ఖమ్మం ..... రెస్పాండెంట్స్

టు
రెస్పాండెంట్ నెం.2
కంద్రకుండ దుర్గ, భర్త:నాగరాజు , వయస్సు:40, వృత్తి: ఓనర్, బోలోర్ పిక్ అప్ గూడ్స్ క్యారేజి వెహికల్ బెరింగ్ నెం AP 39 UN 3066, నివాసం: ఇంటి నెం. 26-123, బిమారాజ్ గుట్ట ఆర్‌టిసి డిపో వెనుక, ఇబ్రహీంపట్నం, విజయవాడ.

నోటీసు

పైన తెలిపిన క్లెయిమ్ పిటీషనర్ మీపై మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్ రాబట్టుకొనుటకై పైన తెలిపిన కోర్టులో మీ హాజరు కొరకు ది.10/06/2025 న వాయిదా ఉండి వున్నది. కావున ఆ రోజు మీరు స్వయముగా కాని లేక మీ తరుపు న్యాయవాది ద్వారా కాని జవాబు చెప్పుకోనుటకు పైన తెలిపిన కోర్టు యందు ఉదయం 10:30 ని.లకు హాజరు కాగలరు లేని ఎడల మీ పరోక్షములో తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో//

రావుల వెంకట్,
న్యాయవాది, ఖమ్మం
సెల్.9866268403

ఖమ్మం
తేది.07-06-2025

In the Court of Special Sessions Judge For Fast Tracking The Cases Relating To Atrocities Against Women Cum V Additional District and Sessions Judge, KHAMMAM
M.A.T.O.P. No. 207/ 2024

బిట్వీన్
1) వడ్డేపల్లి నరేందర్ ... క్లెయిమ్ పిటిషనర్
మరియు
1) కంద్రకుండ నాగరాజు
2) కంద్రకుండ దుర్గ
3) చోల్లా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ విజయవాడ, వీరి తరుపున వీరి బ్రాంచ్ మేనేజర్, ఖమ్మం .... రెస్పాండెంట్స్

టు
రెస్పాండెంట్ నెం 2
కంద్రకుండ దుర్గ, భర్త:నాగరాజు , వయస్సు:40, వృత్తి: ఓనర్, బోలోర్ పిక్ అప్ గూడ్స్ క్యారేజి వెహికల్ బెరింగ్ నెం AP 39 UN 3066, నివాసం: ఇంటి నెం. 26-123, బిమారాజ్ గుట్ట ఆర్‌టిసి డిపో వెనుక, ఇబ్రహీంపట్నం, విజయవాడ.

నోటీసు

పైన తెలిపిన క్లెయిమ్ పిటీషనర్ మీపై మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్ రాబట్టుకొనుటకై పైన తెలిపిన కోర్టులో మీ హాజరు కొరకు ది. 10/06/2025న వాయిదా ఉండి వున్నది. కావున ఆ రోజు మీరు స్వయముగా కాని లేక మీ తరుపు న్యాయవాది ద్వారా కాని జవాబు చెప్పుకోనుటకు పైన తెలిపిన కోర్టు యందు ఉదయం 10:30 ని.లకు హాజరు కాగలరు లేని ఎడల మీ పరోక్షములో తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో//

రావుల వెంకట్,
న్యాయవాది, ఖమ్మం
సెల్.9866268403

ఖమ్మం
తేది.07-06-2025

వేలేరు చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు



ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం వేలేరు చెరువులో అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డే లేకుండా పోతోందని స్థానికులు విమర్శిస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొంతమంది రాజకీయ నాయకులు పొక్లెయిన్, ట్రాక్టర్లతో మట్టి తవ్వి మట్టి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నా రని విమర్శిస్తున్నారు. చెరువు మట్టివారికి కాసుల వర్షం కురిపిస్తుందని, అధికారుల అండదండలతో ఈ అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా చేస్తున్నాడని స్థానిక రైతులు చెబుతున్నారు. కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు నిరాటంకంగా జరిగిపో తున్నాయి. పగటిపూట యంత్రంతో మట్టి తవ్వకాలు చేస్తున్నారు. నామమాత్రపు అనుమతులతో చెరువును లూటి చేస్తున్నారని స్థానికులు అంటున్నారు. అదేమని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే మళ్లీ వారినే వెనకేసుకు రావడం కొసమెరుపు. అదేమంటే ఎమ్మెల్యే పేరును అడ్డం పెట్టుకుని ఈ దందాకు పాల్పడుతున్నారని గ్రామానికి చెందిన రైతులు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

కన్నెత్తి చూడని అధికారులు: గ్రామస్తులు మట్టి దొంగలకు ప్రభుత్వమే దారులు తెరిచినట్లుగా ఈ వ్యవహారం ఉందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామంలో ఉన్న ఖాళీ స్థలాలకు వెంచర్లకు తరలించి ఎకరాల్లో మేటలు వేస్తున్నారు. ఇది సీజన్ కావడంతో నిర్వాహకులు నల్ల మట్టిని కొనుగోలు చేసి పెద్ద కొండలుగా నిలువ చేసుకుంటున్నారు. వేసవికాలం మొదలైన దగ్గర నుంచి ఈ చెరువులో విడతల వారీగా మట్టిని మాయం చేస్తున్నారు. మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకున్న వ్యక్తులు జల్సాగా తిరుగుతున్నారని గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలే చెప్పడం గమనార్హం. మట్టి తవ్వకం దారులు గ్రామాల పరిధిలోని అధికారులను మేనేజ్ చేసుకుంటున్నారని విమర్శ ఉంది. ఈ అక్రమ తవ్వకాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడానికి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సిద్ధమవుతున్నట్లు తెలిసింది.



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

పనిగంటలు పెంపునకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-కంకిపాడు : కార్మికులు పదిగంటలు పిని చేయాలని, అలాగే స్త్రీలు నైట్ డ్యూటీ కూడా చేయాలని చెప్పడం కూటమి ప్రభుత్వానికి కార్మికులపట్ల వైఖరి ఏవిధంగా ఉందో అర్ధమవుతోందని పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు అన్నారు. కార్మికుల పనిగంటలు పెంపుకు నిరసనగా పోరంకిలో మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ కార్మికుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టు ఉందని అన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. తాడిగడప మున్సిపల్ వర్కర్స్ సిఐటియు అధ్యక్షురాలు వై సరళ. తాడిగడప మున్సిపాలిటీ వర్కర్స్ సిఐటియు నాయకురాలు జ్యోతి మేరీ, విష్ణు, దుర్గారావు పాల్గొన్నారు.

మట్టితవ్వకాలను అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కలవపాములలో అనుమతులు లేకుండా జరుగుతున్న మట్టితవ్వకాలను రెవెన్యూ అధికారులు అడ్డుకుని నిలుపుదల చేశారు. గ్రామంలో అనుమతి లేకుండా మట్టితవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయన్న సమాచారం మేర అక్కడకు చేరుకున్న అధికారులు పరిశీలించగా అనుమతులు లేవని నిర్ధారించుకుని తవ్వకాలను నిలిపివేసి, బాధ్యుడైన కలపాల కోటేశ్వర రావుపై ఉయ్యూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : నివాస గృహాలకు అదాని విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగించే విధానాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో నివాస గహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ డోర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి బి .సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో స్మార్ట్ మీటర్ల విధానాన్ని వ్యతిరేకించిన టీడీపీ అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రవేశపెట్టడం అన్యాయం అని, సంబంధిత జీవోని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుత విద్యా శాఖ మంత్రి అయినా నారా లోకేష్ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంగా అదాని స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని, అవసరమైతే వాటిని పగలగొట్టండని అని, ప్రజలకు టిడిపి పార్టీ అండగా ఉంటుందని పిలుపు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. లోకేష్ పిలుపుమేరకు సిపిఎం తరుపున మచిలీపట్నంలో స్మార్ట్ మీటర్ల బిగించే విధానాన్ని వ్యతిరేకిస్తూ, ఎక్కడైతే బిగిస్తారో వాటిని అడ్డుకుంటామని, అవసరమైతే పగలగొడతామని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ .రాజేష్, ఏం పోలి నాయుడు, సిహెచ్ జయరావు తదితరులు పాల్గొన్నారు.



నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్యాన్నదానానికి విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. శనివారం తిరుపతి వాస్తవ్యులు వి.వి.ఎస్ శ్రీధర్ , విజయభాను దంపతులు వారి కుమార్తె హరిణి పేరు మీద 1,00,001 రూపాయలు డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు కి అందజేశారు. దాతలను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది తిమ్మన రామకృష్ణ పాల్గొన్నారు

వెంకటేశ్వరస్వామి దేవస్థానం బ్రహోత్సవాలు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక పాటిమీద గల జగన్నాధపురంలో వేంచేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవములలో భాగంగా శనివారం యాగశాల ప్రవేశం, కుంభారాధన ద్వారతోరణ పూజ, అగ్ని ప్రతిష్టా హోమం, ధ్వజారోహణ గరుడ పటమును ధ్వజస్తంభమునకు ముక్కోటి దేవతల ఆవాహన కొరకు ఎగురవేయుట జరిగినట్లు అలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ సంతానం లేని దంపతులకు గరుడ ముద్దా ప్రసాదంగా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగం శివరాంప్రసాద్ (చిట్టిబాబు), భక్తులు పాల్గొన్నారు.

కూచిపూడిలో 'పల్లెబాట'

ప్రజాశక్తి-మొవ్వ : పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శనివారం పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మొవ్వ మండలంలోని కూచిపూడి లో శుక్రవారం రాత్రి పల్లె నిద్ర చేసిన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జరుగుతున్న పనులను పరిశీలించి ఉపాధి పనులలో పాల్గొన్నారు. అలాగే పెదపూడి జగనన్న కాలనీలో సమస్యలను సేకరించారు. బార్లపూడి దళితవాడలో కూడా పర్యటించారు. ఈ సందర్భంగా కూచిపూడి లో బార్లపూడి రోడ్డులో గల డ్రైనేజీ శాఖ విశ్రాంత ఉద్యోగి కోమటిగుంట బ్రహ్మయ్య నివాసగహం అగ్నిప్రమాదం పడగా వారిని పరామర్శించి ఆర్థిక సహకారం అందించారు. అలాగే పెదపూడి వర్తక సంఘం కళ్యాణ మండపంలో నిర్వహించిన" ప్రగతి పథంలో పామర్రు నియోజకవర్గం-సమస్యల పరిష్కార వేదిక"లోపాల్గొని ప్రజల ద్వారా సమస్యలు సేకరించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వర రావు, వీరంకి తులసీదాస్, మొవ్వ ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంపటి గోపాలకష్ణ పాల్గొన్నారు.



ఎంఎల్ఎకు సమస్యలు తెలుపుతున్న ప్రజలు

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని వడ్లమన్నాడు గ్రామ శివారు ప్రాంతాల్లో తరలించడానికి సిద్ధంగా ఉన్న 22 మగ ఆవు దూడలను స్వాధీనం చేసుకొని నిల్వ ఉంచిన వారిపై గో సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గోవుల సంరక్షణ నిమిత్తం పెదముత్తేవి గోశాలకు తరలించి బందరుకు చెందిన కరిముల్లా, వడ్లమన్నాడుకు చెందిన ప్రభుదాస్‌పై కేసు నమోదు చేశామన్నారు.

కనపర్తిపై కేసు నమోదు చేయాలి : వైసిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఏబీఎన్ ఛానల్ డిబేట్లో శనివారం పాల్గొన్న టిడిపి పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నియోజకవర్గం పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు... మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై కోర్టులో పెండింగ్లో ఉన్న కేసుల గురించి మాట్లాడే క్రమంలో న్యాయవ్యవస్థను కించపరిచే విధంగా కామెంట్స్ చేయడంపై అతనిపై వెంటనే కేసు నమోదు చేయాలని వైసిపి యువనేత పడే గౌతం డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఆమనగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ రిటైర్మెంట్ తర్వాత ఇచ్చే నామినేటెడ్ పోస్టుల కోసం కొందరు జడ్జిలు ఆశపడుతున్నారంటూ నిరాధారమైన ఆరోపణలు చేయడం న్యాయవ్యవస్థను తీవ్రంగా అవమానించడమేనని అన్నారు. న్యాయవ్యవస్థపై ఇలాంటి ఆరోపణలు చేసిన కనపర్తి శ్రీనివాసరావుపై, తప్పుడు కామెంట్స్ చేస్తున్న కనపర్తిని ఆపే ప్రయత్నం చేయకుండా డిబేట్ ను కొనసాగించి దాన్ని ప్రచారం చేసిన ఏబీఎన్ ఛానల్ యాజమాన్యం పైన వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టి న్యాయవ్యవస్థపై ప్రజల్లో గౌరవాన్ని కాపాడాలని గౌతం ప్రభుత్వాన్ని కోరారు.

అంకినీడు ప్రసాద్ మృతికి ఎంపి సంతాపం

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : చల్లపల్లి రాజా కుమారుడు, మాజీ మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు అంకినీడు ప్రసాద్ మృతి పట్ల మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. 1967 నుండి 1972 వరకు అయన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులుగా సేవ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చల్లపల్లిలోని కళాశాల కరెస్పాండంట్ గా పేద విద్యార్థుల విద్యాభివద్ధికి ఎంతో సేవ చేశారని అన్నారు.అవనిగడ్డ నియోజక వర్గంలోని ప్రముఖ దేవాలయాలు అయిన మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, పెదకళ్ళేపల్లి లోని శ్రీ దుర్గ నాగేశ్వర స్వామి ఆలయం, శ్రీకాకుళంలోని శ్రీకాకుళేశ్వర స్వామి ఆలయాలకు ట్రస్టీ గా సేవలు అందించారని, కోయంబత్తూరు లో నివాసం ఉంటున్నప్పటికి ,అప్పుడప్పుడు చల్లపల్లి లోని వారి కోటకు వచ్చి కొన్నాళ్ళు ఇక్కడ ఉండేవారని తెలిపారు.



మహిళలపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఫిర్యాదు

ప్రజాశక్తి-గన్నవరం : సాక్షి టీవీ లైవ్ డిబేట్లో కె. శ్రీనివాసరావు, కృష్ణంరాజు అనే వ్యక్తులు అమరావతి ప్రాంత మహిళలను వేశ్యలుగా, సెక్స్ వర్కర్లుగా పేర్కొంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ శనివారం కూటమి మహిళా నేతలు గన్నవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూల్పూరి కళ్యాణి, రమాదేవి, నెక్కంటి శ్రీదేవి, బొమ్మసాని అరుణ కుమారి, స్వర్ణ కుమారి, తుపాకుల శివలీల, బడుగు ఝాన్సీ, రమ్య, నాగమణి, యశోద, లావణ్య, చేబత్తిన సుజాత, లక్ష్మి, బి.సుకన్య తదితరులు పాల్గొన్నారు.

వికాస్ విద్యార్థులు విజయభేరి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ బెటర్‌మెంట్ పరీక్షా ఫలితాల్లో రెడ్డిగూడెం వికాస్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. బైపిసి విభాగంలో షేక్ ఉమర్ బీ 440 మార్కులకు గానూ 434 మార్కులు సాధించి డివిజన్‌లో ప్రథమ స్థానం సాధించారనీ, ఎంపిసి విభాగంలో వి.సాయితేజ 470 మార్కులకు గానూ 456 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు తెలిపారు. మంచి ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నర్సిరెడ్డి అభినందించారు.



అధిక రుసుం వసూళ్లపై ఇఒ సీరియస్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలోని కేశఖండన శాలలో యాత్రికుల నుంచి అధిక రుసుం వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులపై ఇఒ వి.కె.శీనానాయక్ సీరియస్ అయ్యారు. యాత్రికులను ఇబ్బంది పెడితే విధుల నుంచి తొలగిస్తామని సిబ్బందిని హెచ్చరించారు. సిబ్బంది సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. వేతనాలు లేదా ఇతర సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, తప్పు చేస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



అచ్చమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అచ్చమ్మ వర్ధంతి

ప్రజాశక్తి - విజయవాడ : గుంటూరు బాపనయ్య భవన్‌లోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం రాణి గారి తోట మాజీ సభ్యురాలు, సిడిఎస్ మాజీ అధ్యక్షురాలు గుండ్లతోటి అచ్చమ్మ 8వ వర్ధంతి నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గసభ్యులు ఈ చంద్రశేఖర్ అచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆమె పార్టీకి చేసిన కృషి కుటుంబం, వ్యాపారం సిడిఎస్ మున్సిపల్ పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నగర కమిటీ సభ్యులు డి.వరప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు విద్యుత్ గురుమూర్తి, బి.రూబెన్ కుమార్, శాఖ కార్యదర్శి వై కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి వెంకటేశ్వరరావు జి.గురవయ్య, వి.విజయ కుమార్, ఎస్.ఈశ్వరరావు టి బసవయ్య పాల్గొన్నారు.

యోగాంధ్ర బ్యానర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండల తహశీల్దార్ కార్యాలయంలో నందిగామ డివిజనల్ కార్యాలయం ఎఒ శివ రామకృష్ణ కార్యాలయ అధికారులు, నందిగామ మండల తహశీల్దార్ కార్యాలయం అధికారులతో కలిసి తహశీల్దార్ సురేష్ బాబు 'యోగాంధ్రా' బ్యానర్‌ను ఆవిష్కరించారు. యోగాంధ్ర కో - ఆర్డినేటర్లు డాక్టర్ కృష్ణ మోహన్, డాక్టర్ కవిత కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ దుర్మరణం

ప్రజాశక్తి - వత్సవాయి : రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతిచెందిన సంఘటన పెనుగంచిప్రోలు మండలంలోని మల్లపాడు క్రాస్ రోడ్ వద్ద చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు గొల్లపూడి నుంచి పెళ్లి సరుకులతో వెళు తున్న ట్రాలీ ఆటో జాతీయ రహదారిపై నుంచి పెనుగంచిప్రోలు వెళ్లేందుకు సర్వీసు రోడ్డులోకి తిరుగుతుండగా వెనకగా తెనాలి నుంచి హైదరాబాదు వెళుతున్న కారు ఢీ కొట్టింది. ఆటో పల్టీ కొట్టగా కారు పక్కన గోతిలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో మంగళగిరికి చెందిన ఆటో డ్రైవర్ జానీ(55) తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న హైదరాబాద్ కూకట్పల్లికి చెందిన విష్ణు బోట్ల శంకర్ భార్య ఇద్దరు పిల్లలకు ఎటువంటి గాయాలు కాలేదు. కారులో వారు సీటు బెల్టు పెట్టుకోవడంతో పాటు ఎయిర్ బెలూన్సు ఓపెన్ అయ్యాయి. వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. పెనుగంచిప్రోలు ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

పిల్లల పట్ల బాధ్యతగా ఉండాలి : వసంత కుమారి

విజయవాడ : 58, 59వ డివిజన్‌లో ఉన్న శానిటరీ వర్కర్స్‌కి కేర్ అండ్ కమ్యూనిటీ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ ప్రోగ్రాంని ఉద్దేశించి డాన్‌బాస్కో లెర్నింగ్ సెంటర్ ప్రోగ్రాం మేనేజర్ అయినా ఎమ్‌డి వసంత కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లి తండ్రులు పిల్లల పట్ల బాధ్యత కలిగి ఉండాలని చెప్పారు. ప్రస్తుతం తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లల్ని నిర్లక్ష్యం చేస్తుండటంతో పిల్లలు అనేక రకాల అలవాట్లకు బానిసలవుతున్నారన్నారు. దురలవాట్లకు బానిసలైన పిల్లలకు కౌన్సెలింగ్, థెరపీ ఇచ్చి సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు డాన్‌బాస్కో నవజీవన్ సంస్థ కృషి చేస్తోందని ఆమె అన్నారు. ఎవరైనా ఉంటే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిబి లెర్నింగ్ సెంటర్ టీచర్ టి.శ్రావణి, శానిటేషన్ వర్కర్స్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పేదలకు, రోగులకు అన్నదానం

ప్రజాశక్తి - మైలవరం : లయన్ శ్వేతా బిందు పుట్టినరోజు సందర్భంగా శనివారం పేదలకు, మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు స్థానిక వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం ఆవరణంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ జాస్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మెంబర్లు చలవాది గుప్తా హరీష్ కుమార్, లేళ్ల ఏడుకొండలు, నాగ ప్రసాద్, ఎ.చంద్రశేఖర్, తాడేపల్లి వెంకటేశ్వరరావు, పులిపాటి శ్రీనివాసరావు, కోయ శ్రీనివాసరావు, బాలాజీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



హోటళ్లపై కొరవడిన పర్యవేక్షణ

ప్రమాదంలో వినియోగదారుల ఆరోగ్యం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు పట్టణంలో పలు భోజన, టిఫిన్ హోటల్స్‌పై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ కొరవడిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెనుగంచిప్రోలులో పరిసరాల శుభ్రత, తిను బండారాల పదార్థాలు నాణ్యత పాటించకుండా, అధిక ధరలకు తినే పదార్థాలు విక్రయిస్తూ పరిశుభ్రత పాటించకుండా నాణ్యతలేని పదార్థాలను విక్రయిస్తున్నా ఫిర్యాదులు లేకపోవడంతో ఫుడ్స్ ఇన్‌స్పెక్టర్‌లు దాడులు నిర్వహించడం లేదని పెనుగంచిప్రోలు ప్రజలు చర్చించుకుంటున్నారు. జగ్గయ్యపేట, నందిగామ, పట్టణాలలో ఫుడ్స్ ఇన్‌స్పెక్టర్ దాడులు నిర్వహిస్తున్నారు. కానీ రెండోస్థానంలో ఉన్న దేవస్థానం తిరుపతమ్మ పుణ్యక్షేత్రానికి నిత్యం వేల సంఖ్యల్లో యాత్రికులు వస్తున్నారు. అలాంటి గ్రామంలో టిఫిన్, భోజనం హోటల్స్ భారీగా నడుస్తున్నాయి. అయినా ఫుడ్స్ ఇన్‌స్పెక్టర్ మాత్రం పర్యవేక్షణ కరువయిందని యాత్రికులు విమర్శిస్తున్నారు. భోజనం హోటల్‌లో, టీ హోటల్లో పరిశు భ్రత లోపించిందని ఈగలు తినుబండారాలపై వాలటంతో శు భ్రత పాటించడం లేదని, హోటల్లో కూడా శుభ్రంగా ఉండటం లేదని, ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికయినా ప్రభుత్వ అధికారులు శుభ్రత, నాణ్యత పాటించకుండా అధిక ధరలకు విక్రయించే హోటల్స్‌పై చర్యలు తీసుకోవాలని యాత్రికులు కోరుతున్నారు.

రాయితీపై జీలుగులు, దాణా పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం, కంచల గ్రామంలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు జీలుగులు, పాడి రైతులకు దాణా టిడిపి మండల అధ్యక్షుడు వీరంకి వీరస్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ రైతులను అన్ని రకాల ఆదుకోవాలని ఆలోచనతో రైతుల పక్షాన నిలబడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, మందడపు వెంకట్రావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వాసు విలేజ్ వెటర్నరీ డాక్టర్ సుష్మ, రైతులు పాడి రైతులు పాల్గొన్నారు.

మహిళలపై అవమానకర వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - నందిగామ : అమరావతి వేశ్యల రాజధానిగా మహిళలను అవమానకరంగా మాట్లాడటం చాలా అమానుషం అని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఈ మేరకు టివి జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను ఆమె శనివారం ఖండించారు.



పిఎంఇజిపి వెబ్ ఆప్షన్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: గత మూడు మాసాలుగా పీఎం ఈజిపి పోర్టల్ వెబ్ ఆప్షన్ ఓపెన్ అవక ఎంతోమంది ఔత్సాహిక పారిశ్రామిక నిరుద్యోగ యువకులు బ్యాంకులు చుట్టూ తిరుగుతున్నారని వైసిపి చేనేత విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఒక పెంటి శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. ఇటీవల ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం పిఎంఈజీపి లో ఖాదీ గ్రామీణ పరిశ్రమకు సబ్సిడీ చెల్లిస్తున్నట్టు కేంద్ర ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలో పీఎంఈజీపి కేంద్ర ఖాదీ గ్రామీణ అభివృద్ధి కమిషన్, ఆంధ్రప్రదేశ్ జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్తంగా నిరుద్యోగ యువతీ యువకులకు గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పేందుకు 35 శాతం సబ్సిడీలతో ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆప్షన్ ఓపెన్ అవక నిరుద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

నకిలీ విత్తనాల బెడద : రైతులు గగ్గోలు

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో పత్తి, మొక్కజొన్న మొదలగు పంటలు సాగు చేసే రైతులకు తొలకరి వర్షాలు పలకరిస్తే వ్యవసాయానికి కావాల్సిన విత్తనాలు, ఎరువుల కోసం పరుగులు పెడుతూ ఉంటారు. నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు నియోజవర్గంలో 70 శాతం పత్తి మొక్కజొన్న పంటల సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే రైతులు తమ పంట పొలాలను దుక్కులు దున్ని పొలాలను వ్యవసాయానికి సిద్ధం చేస్తున్నారు. వర్షాలు కురిస్తే విత్తనాల కోసం ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సి వస్తోంది.

కొంతమంది కేటుగాళ్లు రైతుల అవసరాన్ని ఆసరా చేసుకుని నకిలీ విత్తనాలు అంటగడుతున్నారు. గతంలో కూడా ఇదే మండలంలో దొడ్డ దేవరపాడు గ్రామానికి చెందిన పల్లికంటి బాబు జుజ్జూరు గ్రామానికి చెందిన మాదిరాజు వెంకటేశ్వరరావు నకిలీ విత్తనాలు వల్ల నష్టపోయిన పరిస్థితి. పత్తి విత్తనాలను రైతులు వివిధ కంపెనీ ప్రతినిధులు ద్వారా స్థానికంగా ఉన్న వ్యాపారుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్నారు. ఏ విత్తనం సరైందో ఏ విత్తనం నకిలీదో అర్థం కాక చేతికి అందిన వెంటనే విత్తనాలు నాటుతున్నారు.

నకిలీ విత్తనాలు ఆకర్షమైన ప్యాకింగ్‌తో రైతుల్ని ఆకర్షిస్తున్నాయి. కేటుగాళ్లు నకిలీ విత్తనాలు రైతులకు పెద్ద ఎత్తున విక్రయాలు కొనసాగిస్తున్నారు. నకిలీ విత్తనాలు తెచ్చి బ్రాండెడ్ పేరుతో సరికొత్త మోసం గీస్తున్నారు. అధిక దిగుబడి పేరిట రైతులు ఆకర్షణవుతున్నారు. వ్యవసాయ శాఖ వద్ద సరైన సమాచారం లేకపోవడంతో అటువంటి కిలాడీలు పెద్ద ఎత్తున కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో రైతులకు నకిలీ విత్తనాలు అంటగడుతున్నారు. మండలంలో జుజ్జూరు గ్రామానికి చెందిన కౌలు రైతు సింగంశెట్టి కోటేశ్వరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఐదు ఎకరాలు పత్తి సాగు చేస్తున్నారని నకిలీ విత్తనాల బెడద సరైన విత్తనాలు ఎంపిక చేసుకోవడంలో విఫలం చెందడం వల్ల పకతి వైపరీత్యాల వల్ల ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోవడం వల్ల గత 20 సంవత్సరాలు నుండి 20 లక్షల రూపాయల వరకు అప్పులు పాలయానని అన్నారు. జుజ్జూరుకు చెందిన కోలా చిన్న బసవయ్య పత్తి మొక్కజొన్న మిర్చి పది ఎకరాలు కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తున్నానని ప్రతి సంవత్సరం నష్టాల పాలయ్యానని వాపోతున్నారు. డీజిల్ ధరలు పెరగడంతో డాక్టర్ వ్యవసాయ ఖర్చులు పెరిగాయని సాగునీరు సక్రమంగా అందకపోవటం వల్ల ఆయిల్ ఇంజిన్ ధర నీరు అందించడం ఖర్చులు పెరుగుతున్నాయని బడా కంపెనీల విత్తనాలు కొని నాణ్యత లేకపోవడంతో మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి కంపెనీలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

- మూడో రోజుకు మసులా బీచ్ ఫెస్టివల్
- జనసంద్రమైన మంగినపూడి సముద్ర తీరం
- వివిధ రకాల ఫుడ్ స్టాల్స్, సాంప్రదాయ హస్తకళల స్టాళ్లు ఏర్పాటు
- హెలీ రైడ్, పార గ్లైడింగ్‌తో సరికొత్త అనుభూతి











బీచ్ జనసంద్రం



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మసులా బీచ్ ఫెస్టివల్ కు గత రెండు రోజులుగా తరలి వస్తున్న అశేష పర్యాటకులతో మంగినపూడి బీచ్ సముద్ర తీరంలో మూడవ రోజూ శనివారం కోలాహాలం కొనసాగింది. వచ్చిన పర్యాటకులతో మంగినపూడి సముద్ర తీరం జనసంద్రాన్ని తలపించింది. వివిధ ప్రాంతాల నుండి ఉదయం నుంచే పర్యాటకుల తాకిడి మొదలైంది. మసులా బీచ్ ఫెస్టివల్ 3వ రోజూ రెట్టించిన ఉత్సాహంతో పర్యాటకుల సందడి చేశారు. ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా.. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా హెలీ రైడ్, పార గ్లైడింగ్ ను ఎక్కి సరికొత్త అనుభూతి చెందారు. వాటిలో రైడింగ్ చేసేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో క్యూ కడుతున్నారు. మరోవైపు చిన్నారులే కాకుండా పెద్దలు సైతం గుర్రపు స్వారీ చేసేందుకు ఆసక్తి చూపారు. పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు కావడంతో పెద్దలతో పాటు యువత సందడి చేశారు. బీచ్ ఫెస్టివల్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన అనేక రకాల ఫుడ్ స్టాళ్లు, ఫుడ్ కోర్టులు, ఫాస్ట్ ఫుడ్స్, బిర్యానీ స్టాళ్ల వద్ద రుచులను ఆస్వాదించారు. వినోదాలను అందించే జెయింట్ వీల్, ట్రైన్, విమానం, కొలంబస్, సముద్రంలో బోట్ రైడింగ్, అడ్వెంచర్ స్పోర్ట్స్, కలంకారి, ఆప్కో చేనేత వస్త్రాలు, కొండపల్లి, లేపాక్షి బొమ్మలు, ప్రపంచ ప్రసిద్ధి చెందిన బందరు లడ్డు, బందరు హల్వా, బాదం పాలు, కాకినాడ ఖాజా, విజయ డైరీ పాల ఉత్పత్తులు, రోల్డ్ గోల్డ్, డ్రై ఫ్రూట్స్, స్మోక్ బిస్కెట్స్, గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సహాయం తదితర స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఒకవిధంగా బీచ్ ప్రాంగణం మొత్తం వివిధ రకాల వంటకాల సువాసనలతో నిండిపోయి పర్యాటకులను నోరూరించాయి. బీచ్ లో అధిక సంఖ్యలో బిర్యానీ, ఐస్ క్రీమ్ లు స్టాళ్లు ఏర్పాటు చేశారు. రోల్డ్ గోల్డు నగలు, కలంకారి వస్త్రాలు కొనేందుకు స్టాళ్ల వద్ద అధిక సంఖ్యలో మహిళలు బారులుతీరారు.







ఏడు కిలోమీటర్ల మేర నిలిచిన ట్రాఫిక్

- ఇరుక్కుపోయిన రాష్ట్ర మంత్రులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : మసులా బీచ్ ఫెస్ట్ కి శనివారం రాష్ట్ర నలు మూలల నుండి లక్షలాది మంది పర్యాటకులు తరలి రావడంతో మంగిన పూడి బీచ్ ప్రాంతం జన సంద్రంలా మారిం ది. శనివారం సెలవు దినం కావడంతో పర్యాటకులు ఊహించని స్థాయిలో బారులు తీరారు. దీనివల్ల బీచ్ కు వచ్చే దారులన్నీ వాహనలతో నిండి పోయింది. పెస్టివల్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మచిలీపట్నం వచ్చిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కోలుసు .పార్థ సారథి,మరియు కొల్లు రవీంద్ర ట్రాపిక్ లో ఇరుక్కుపోవడంతో పెస్టివల్ దగ్గరకు రావడానికి తీవ్ర అవస్థలు పడ్డారు. సాయంత్రం ఆరు గంటలకు రావాల్సిన మంత్రులు 8:30 గంటలకు వచ్చారు. వీరి రావడానికే ఇంత సమయం పడితే ఇక సామాన్య ప్రజల పరిస్తితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఊహించని స్థాయిలో పర్యకులు రావడం, దీంతో వాహనాలు భారీగా రావడంతో ఈ సమస్య తలెత్తింది. అయితే ట్రాపిక్‌లో ఇరుక్కు పోయిన మంత్రులు కాన్వాయ్ ఎంత సేపటికి కదలక పోవడంతో మంత్రులు నారాయణ,కొల్లు రవీంద్రలు వారి వారి వాహనాలు దిగి నడుచుకుంటూ ఈవెంట్ దగ్గరకు వచ్చారు. జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు స్వయంగా ట్రాపిక్ క్లియర్ చేయాల్సి వచ్చిందంటే పరిస్తితి అర్థం చేసుకోవచ్చు.



ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తున్న ఎస్‌పి



వాహనాల రద్దీ

కొనసాగుతున్న సికయాకింగ్ పోటీలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మసులా బీచ్. పెస్టివల్ కార్యక్రమంలో భాగంగా బీచ్ లో జరుగుతున్న కయాకింగ్ పోటీలు శనివారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ పోటీలలో మొత్తం 17 రాష్ట్రాల క్రీడాకారులు పోటీ పడుతుండగా మన రాష్ట్ర క్రీడాకారులు అద్భుత ప్రతిభ చూపి ఫైనల్స్ కు చేరారు. కయాకింగ్ 500మీటర్ల పురుషుల విభాగంలో మొత్తం 12 మంది ఫైనల్స్ కు చేరుకోగా జి. భాస్కర్ (ఏలూరు జిల్లా), యన్ రాజేష్ (కష్ణ జిల్లా), బి.రాజు, యు సతీష్ లు విశాఖ జిల్లా కు చెందిన క్రీడాకారులు ఉన్నారు. కయాకింగ్ 500 మీ మాస్టర్ విభాగంలో 12 మంది ఫైనల్స్ కు చేరుకోగా 3 మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ఉన్నారు. వారిలో డి. దేవదాస్ (నంద్యాల జిల్లా), పి. కనకయ్య (ఎన్ టి ఆర్ జిల్లా), ఎం. రాజేశ్ (ఏలూరు జిల్లా) ఉన్నారు. అలాగే కయాకింగ్ 500 మీటర్ల అండర్ 18 విభాగంలో 12 మంది ఫైనల్స్ కు చేరుకోగా 7గురు ఆంధ్ర రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ఉండటం గర్వకారణం. వారిలో అభిలాష్ విఘ్నేష్,జి. గణేష్, టి. జాన్ వెస్లీ, కె. ఈశ్వర్, కె. రోహిత్ సాయి మనోజ్, ఎల్ దివేశ్వర్, ఎం. ఈశ్వర్ లు ఉన్నారు.

కబడ్డీలో ఆంధ్రప్రదేశ్ జట్ల ముందంజ

- వాలీబాల్ సెమీ ఫైనల్స్ కు అర్హత
- హోరాహోరీగా కబడ్డీ టోర్నీ
- నేటితో ముగియనున్న పోటీలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ లో మసులా బీచ్ ఫెస్ట్ లో భాగంగా జరుగుతున్న ఆహ్వానపు వాలీబాల్ బీచ్ టోర్నమెంట్, 13వ జాతీయస్థాయి బీచ్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీల్లో జట్లు క్వార్టర్ ఫైనల్స్ చేరుకున్నాయి. ఎంతో హెూరా హెూరిగా నువ్వా నేనా అన్నట్లు గా కబడ్డీ పోటీలు జరుగుతున్నాయి. శనివారం జరిగిన వాలీబాల్ మ్యాచ్ లలో పశ్చిమగోదావరి జట్టుపై 2-0 తేడాతో గుంటూరు జట్టు విజయం సాధించింది. కష్ణాజిల్లాపై 2-1 తేడాతో విశాఖపట్నం జట్టు గెలుపొందింది. పురుషుల విభాగంలో కడపపై 2-0 తేడాతో కష్ణాజిల్లా, గుంటూరుపై 2-0 తేడాతో విశాఖపట్నం విజయం సాధించాయి. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న ఈ టోర్నిలో మహిళల విభాగంలో గుంటూరు, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, కష్ణాజిల్లా జట్లు, పురుషుల విభాగంలో విశాఖపట్నం, శ్రీకాకుళం, గుంటూరు, విజయనగరం, కష్ణాజిల్లా, కడప, తూర్పుగోదావరి జట్లు పాల్గొన్నాయి. పురుషుల విభాగంలో కష్ణాజిల్లా, విశాఖపట్నం, గుంటూరు జట్లు సెమీ ఫైనల్స్ కు అర్హత సాధించాయి. ఆదివారంతో ఈ టోర్ని ముగియనుంది.

అతిధ్య ఏపీ జట్లు ప్రీ క్వార్టర్ ఫైనల్స్ కు అర్హత

కబడ్డీ పురుషుల విభాగంలో అతిధ్య ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రీ క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకోగా రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర జట్లు క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నాయి. కేరళ, గోవా, ఉత్తరాఖండ్, తమిళనాడు, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ జట్లు ప్రీ క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నాయి. మహిళల విభాగంలో అతిధ్య ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రీ క్వార్టర్ ఫైనల్స్ కు అర్హత సాధించగా హర్యానా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ జట్లు క్వార్టర్ ఫైనల్స్ కు దూసుకుపోయాయి. వీటితో పాటు మహారాష్ట్ర, వెస్ట్ బెంగల్, తమిళనాడు, రాజస్థాన్, గోవా, మధ్యప్రదేశ్ జట్లు సైతం ప్రీ క్వార్టర్ ఫైనల్స్ చేరుకున్నాయి.

బీచ్‌ను వాటర్ స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తాం

- క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం మంగినపూడి బీచ్‌కు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తెచ్చేందుకు కషి చేస్తామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. మచిలీపట్నం మంగినపూడి బీచ్ వద్ద జరుగుతున్న మసులా బీచ్ ఫెస్టివల్ లో శనివారం ఆయన పాల్గొన్నారు. మూడవ రోజు సీ కయాకింగ్ పోటీలను మంత్రి రవీంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం బీచ్ వద్ద జరుగుతున్న అడ్వెంచర్ స్పోర్ట్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని టూరిజం, స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దాలన్న సీఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్ క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారిలోని ప్రతిభను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ ఇక్కడ ప్రజలు చూపుతున్న ఆదరణ మరువలేనిదన్నారు.













కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉచిత నేత్ర వైద్య శిబిరం


ప్రజాశక్తి - వత్సవాయి : జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ చే నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వత్సవాయి మండలం గోపినేనిపాలెం గ్రామ హైస్కూల్‌లో గోపినేనీ పాలెం, చిన్న మోదుగుపల్లి గ్రామ ప్రజలకు ఈ పరీక్షలు నిర్వహించారు. విజయవాడ శంకర్ నేత్రాలయం వారిచే కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వారు 145 మందిలో 55 మందికి కళ్ళజోళ్ళు, 34 మంది ఆపరేషన్‌కు గుర్తించారు. 14 మందికి పొరలు ఉన్నట్లు గుర్తించారు. కంటి లోపు ఉన్న వారిని త్వరలో శంకర్ నేత్రాలయం విజయవాడ వద్ద తెలిపారు. జయప్రద ఫౌండేషన్ ద్వారా కళ్ళజోడు కూడా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు. జనరల్ వైద్య విభాగంలో షుగర్, బీపీ రక్తపరీక్షలు నిర్వహించారు. 140 మందికి డాక్టర్ కృష్ణ చైతన్య వైద్య పరీక్షలు నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం, వైవిఎస్ రెడ్డి, మల్లెల శివ, ధూళిపాళ్ల లక్ష్మణరావు, కర్నాటి రఘు, బొజ్జ కిషోర్ మోహన్‌రావు, జయప్రద ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కామినేని కిషోర్, అలసకాని నవీన్, గింజుపల్లి వీరబాబు, ఈ శిబిరానికి సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ఆశ వర్కర్లు, ఎఎన్ఎంలు కూడా పాల్గొన్నారు.

ఛత్రపతి కాంస్య విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో ఆవిష్కరించనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విగ్రహ కమిటీ ప్రతినిధులు కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో విగ్రహ కమిటీ ప్రతినిధులు పిన్నం వెంగళరావు, నోముల రఘు, పబ్బతి నరేంద్ర, సంక భాస్కర్, అల్లి రవి చంద్‌లు మాట్లాడుతూ పట్టణంలో ఈ నెల 9న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేటలోని విజయవాడ రోడ్‌లో శివాజీ సర్కిల్లో 11 అడుగుల కోటపై గుర్రంపై ఛత్రపతి శివాజీ మహారాజ్ 13 అడుగుల విగ్రహ ఏర్పాట్లు దాదాపు పూర్తయినట్లు వివరించారు. ఈ నెల 9న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో చాముండేశ్వరి పీఠాధిపతులు పాల్గొంటారని తెలిపారు.

కృష్ణమోహన్‌కు సన్మానం

ప్రజాశక్తి - తిరువూరు : మానవ హక్కుల కౌన్సిల్‌కు జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజా కృష్ణ మోహన్‌ను ఆ పార్టీ నాయకులు శనివారం తిరువూరులోని రాజీవ్ భవనంలో ఘనంగా సన్మానించారు. దేశంలో కోల్పోతున్న మానవ హక్కులను కృష్ణ మోహన్ కాపాడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇజ్జాడ జగన్నాథం, బొడ్డు ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో నమాజ్‌లో ముస్లిములు



నందిగామలో ముస్లిం సోదరుల సందడి

ఐజిఎంసి స్టేడియంలో బక్రీద్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో బక్రీద్ సందర్భంగా ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రధాన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు సందేశాన్ని మొహమ్మద్ రఫీక్ అహ్మద్, ఉర్దూ ప్రసంగాన్ని నమాజ్ ముఫ్తీ హబీబ్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షులు డాక్టర్ కాలేశా వలి, ప్రధాన కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు ముస్లిం పెద్దలు బక్రీద్ విశిష్టత గురించి తెలిపారు

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల్లో బక్రీద్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో పెనుగంచిప్రోలు, మంగోల్లు, వత్సవాయి, మక్కపేట, భీమవరం, తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు మసీదుకు వెళ్లి ప్రార్థన చేపట్టారు. ముస్లిం సోదరులు బంధువులను, తోబుట్టులను, అలింగనం చేసుకున్నారు. **ఘనంగా బక్రీద్ వేడుకలు**

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : బక్రీద్ త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ అన్నారు. బీజేపీ సీనియర్ నేత దుర్భేశుల హుస్సేన్, ఆధ్వర్యంలో ఊర్మిళ నగర్ లోని హెచ్‌ఓ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సామూహిక ప్రార్థనల్లో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సలీం , మీరావలి, ఖాసీం ముస్లిం, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బక్రీద్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదుల్లో చేరి ప్రత్యేకంగా నమాజు చేశారు. ఇబ్రహీం విశ్వాసానికి నమ్మకానికి గుర్తుగా ఈ పండుగ వేడుకలను ముస్లిములు ఆచరిస్తారు.

నందిగామ : నందిగామలో బక్రీద్ వేడుకలు నిర్వహించారు. ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. బక్రీద్ (ఈద్-ఉల్-అధా) సందర్భంగా నందిగామ పట్టణంలోని ముస్లిం సోదరులందరూ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ సందర్భంగా, ముస్లిం సోదరులు మసీదుల్లో సామూహిక ప్రార్థనలు చేసి నమాజ్ చేశారు. నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

తిరువూరు : తిరువూరులో బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాహ్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

జగ్గయ్యపేట : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని జగ్గయ్యపేట నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ సత్తార్ శనివారం పట్టణంలోని ఉదయభాను నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, నాయకులు ఆలీ అస్గర్, అడ్వకేటెడ్ సామినేని రాము, పుప్పాల భరత్ సాయి, గొర్రెపాటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చెస్ క్రీడా సంబరాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కానూరులోని స్కాట్ స్ప్రైన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఐదు రోజులుగా జరుగుతున్న చెస్ పోటీలు, శిక్షణా తరగతులు ఘనంగా ముగిశాయి. చెస్ గ్రాండ్ మాస్టర్ తేజస్ బకరే ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెస్ క్రీడ సులభంగా నేర్చుకోవచ్చని తెలిపారు. వేసవిలో విద్యార్థులకు ఇటువంటి శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శిక్షణ తీసుకున్న క్రీడాకారులు చక్కని నైపుణ్యతను పెంచుకున్నారని అన్నారు. భవిష్యత్తులో ఆంధ్ర ప్రదేశ్ నుండి ఎక్కువ మంది క్రీడాకారులు దేశానికి మంచి మెడల్స్ తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆర్గనింగ్ సెక్రటరీ యన్. ఎం.ఫణి కుమార్, స్కూల్ సి ఈ వో కొడాలి జాహ్నవి, ప్రిన్సిపాల్ చలసాని ప్రతిమ, ఆంధ్రా చెస్ అసోసియేషన్ సెక్రటరీ కె.జగదీష్, ఎస్. ఆర్.ఆర్. చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ పి.రేణుక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్,మెమంటోస్ అందచేశారు.





సిఎంను కలిసిన నెట్టెం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ అధికార బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వెలగపూడి సచివాల యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు అవకాశం ఇచ్చినందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

చెస్ కోచ్‌లకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి - కంచికచర్ల

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్ప్రాట్స్ ఫైన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 3,4 తేదీల్లో చెస్ ఇన్ స్కూల్ సెమినార్ నిర్వహించారు. దీనిద్వారా నూతన విద్యార్థులకు ప్రొఫెషనల్ కోచ్‌లను తయారు చేసే చెస్ ఇన్ స్కూల్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన చెస్‌కోచ్ చెవిటికల్లు గ్రామ వాసి అయిన జి.చెన్నకేశవులు శుక్రవారం గుజరాత్ కు చెందిన ఇండియన్ చెస్ 11వ గ్రాండ్ మాస్టర. తేజెస్ బకరే చెన్నకేశవులను ఘనంగా సన్మానించారు. షీల్డ్, ప్రశంసా పత్రాన్ని అందించారు. తేజెస్ బకరే మాట్లాడుతూ చెన్నకేశవులుకు మంచి భవిష్యత్ ఉందని ఇలాంటి సన్మానాలు షీల్డ్‌లు మరెన్నో అందుకోవాలని తన కింద విద్యార్థులకు ఏంత గానో సహాయం అందించాలని సూచించారు.

వరిగడ్డి వామి దగ్ధం

ప్రజాశక్తి - వత్సవాయి : నాలుగు ఎకరాల వరిగడ్డి వామి దగ్ధమైన సంఘటన మండలంలోని మంగోల్లు గ్రామంలో చోటు చేసుకుంది. సమాచారం మేరకు ఆ గ్రామానికి చెందిన దేవినేని వెంకటేశ్వరావు చెందిన వరిగడ్డి వామి నుంచి మంటలు రావటాన్ని గమనించిన స్థానికులు విషయాన్ని ఆయనకు తెలిపారు. అప్పటికే వరిగడ్డి వామి పూర్తిగా కాలిపోయింది. 32 వేల రూపాయలు వరకు ఆస్తి నష్టం కలిగినట్లు ఆయన తెలిపారు.



తిరుపతమ్మకు వెండి చెంబు అందజేత

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండల కేంద్రంలోని తిరుపతమ్మ దేవస్థానానికి లింగగూడెం గ్రామ వాస్తవ్యులు మాదినేని నాగేష్ తండ్రి వెంకటనారాయణ వీరి కుటుంబ సభ్యులు 100 గ్రాములు మిశ్రమ వెండి చెంబు సమర్పించారు. దాతలకు దేవస్థానం ఎఇఒ, దేవస్థాన ఇన్‌స్పెక్టర్ వేద ఆశీర్వచనం, శేష వస్త్రం, తీర్థ ప్రసాదం అందజేశారు.



ఎడి ప్రసాదరావు సన్మానిస్తున్న లితీష్ తదితరులు

దుర్గాప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరానికి చెందిన ఎ.దుర్గాప్రసాద్ మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్‌గా నియమితులైన సందర్భంగా శనివారం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజీపీగా మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్లెక్సిబుల్ మోటార్ అందజేత

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రతి వ్యక్తి వచ్చే సంపాదనలో కనీసం 10శాతం సహాయం చేస్తే వారు ఎంతో అభివృద్ధి చెందుతారని జగ్గయ్యపేట ఎల్‌ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎన్‌వి.సత్యనారాయణ ప్రసాద్, ఎల్‌ఐసి డెవలప్‌మెంట్ ఆఫీసర్ వి.లక్ష్మణ్ నాయుడు అన్నారు. పెనుగంచిప్రోలు మండలంలోని కొనకంచి అంగన్వాడీ కేంద్రం 1కి ఫ్లెక్సిబుల్ మోటర్ డొనేట్ చేసి ప్రారంభించారు.



భక్తిశ్రద్ధలతో బక్రీద్


ఉయ్యూరులో...

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణంలో శనివారం ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు జరిగాయి. పట్టణంలోని మియా ఖాన్, గుల్జార్ చౌక్, షాహి, నూర్ తదితర మసీదుల్లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-గన్నవరం :** త్యాగం, సహనం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు ప్రతీక బక్రీద్ అని ముస్తాబాద్ జామియా మస్జిద్ ఇమామ్ హసీన్ ఇక్బాల్ ముస్తాబాద్ లోని ఈద్గా లో జరిగిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల లో పాల్గొన్న ముస్లిం సోదరులనుదేశించి సందేశం ఇచ్చారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** తాడిగడప మునిసిపాలిటీ పరిధిలోని కానూరులో బక్రీద్ పండుగ సందర్భంగా మస్జిద్ ఏ ముబారక్ అహలెహదీస్ సనత్ నగర్ వారి ఆధ్వర్యంలో ఈదుల్ అజహ నమాజ్ పిన్నమనేని టీచర్స్ కాలనీ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం మైనార్టీ నాయకులు సిద్ధిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను అవనిగడ్డలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏడో వార్డులోని జామియా మసీదు లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకోవడంతోపాటు మసీదులో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ ఈ ఐడి ఆలి ద నమాజ్ మసీదు ప్రెసిడెంట్ ఎండి షాజాద్, వైస్ ప్రెసిడెంట్ సెక్రెటరీ గో స్కాన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు, పరిసర గ్రామాల్లో శనివారం బక్రీద్ పండుగను భక్తి ప్రపత్తులతో జరు పుకున్నారు ఈసందర్భంగా పెద్దమసీదు, దయార మసీదు, చిన్నమసీదుతో పాటు ఇత ర మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఈద్గావద్ద ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతారం గోరీమసీదుకు చేరుకుని పెద్దలను స్మరించుకున్నారు. ఏంఎసీ మాజీ చైర్మన్ అబుకలామ్, కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, సలీమ్, వాకర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు సత్తార్, జలీల్, ఉయ్యూరు మాజీ చైర్మన్ ఖుద్దూస్, టీడీపీ నాయకుడు అర్రియాజ్ తదితరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** బక్రీద్ సందర్భంగా పామర్రు ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని పటేల్‌లంక, గురజాడ, కపిలేశ్వరపురం, తదితర ప్రాంతాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.


కంకిపాడులో...


గుడివాడలో...


అవనిగడ్డలో...

దివి వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో దివి వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. ఇప్పటి వరకు దివి వాకర్స్ అసోసి యేషన్ కి అధ్యక్షులుగా న్యాయ వాది తిమ్మన సుబ్బారావు కొనసాగుతున్నారు. ఎంఈఓ టి రామదాసు, పూర్వ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది పర్చూ రీ రాఘవేంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా కొండవీటి మురళిని, ట్రెజరర్ గా వడ్లమూడి నాగ వెంకట శశి కుమార్‌ను, ఉపాధ్యక్షులుగా కొల్లాయిగుంట రాఘవులును ఎన్నుకున్నారు. కాగా ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గరికపాటి వెంకటేశ్వరరావు, గునుగుల మాల్యాద్రి, కోట యూరిగగా రిన్, ఎన్ ఎన్ స్వామి, కాకర్ల సుబ్బారావు, బచ్చు సీతా రామాంజనేయులు, కోడూరు శ్రీనివాసరావు కొండవీటి మాధవిలత పాటు గౌరవ అధ్యక్షులుగా ఆర్ రాఘవరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని వాకర్స్ సభ్యులు అభినందించారు.


మాట్లాడుతున్న తలశిల స్వర్ణలత

అమరావతి మహిళలపై వ్యాఖ్యలు బాధాకరం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అమరావతి రాజధానిపై వైసీపీ ఛానల్లో జర్నలిస్ట్ ముసుగులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అతి జుగుప్సాకర వ్యాఖ్యలు చేయటం తగదని టిడిపి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత ఘాటుగా విమర్శించారు. శనివారం అవనిగడ్డ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఐదు కోట్ల మంది ప్రజలకు కలల రాజధానిగా నిర్మితమవుతున్న అమరావతిపై అనుక్షణం విషం చిమ్మేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. సాక్షి ఛానల్ సాక్షిగా మహిళలను అవమానపరిచిన వారిద్దరిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపాలని స్వర్ణలత డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, టిడిపి డ్వాక్రా అంగన్వాడి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుంకర లక్ష్మి, జనసేన నాయకురాలు వచ్చు కష్ణకుమారి, ఉగాది రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు

పృథ్వీరాజ్ చౌహాన్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : దేశం కోసం ప్రాణాలర్పించిన మహావీరుడు పథ్వీరాజ్ చౌహాన్ 859 జయంతి వేడుకలు అవనిగడ్డలోని అగ్నికుల క్షత్రియ కమ్యూనిటీ హాల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పథ్వీరాజ్ చౌహాన్ చిత్రపటానికి అగ్నికుల క్షత్రియ యూత్ ఫోర్స్ జాతీయ గౌరవ సలహాదారులు లంకె యుగంధర్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోలా వెంకటేశ్వరరావు, కోలా బాలాజీ, సైకం శ్రీనివాసరావు, మేడ నెల బాలుడు పాల్గొన్నారు



క్రీడల నిర్వహణకూ బీచ్‌ను అభివృద్ధి చేస్తాం : మంత్రి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మంగినపూడి బీచ్‌ను పర్యాటకంతో పాటు వివిధ క్రీడల నిర్వహణ ప్రాంతంగాను తీర్చిదిద్దేందుకు ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో రాష్ట్ర మంత్రి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ లతో కలిసి అర్జున అవార్డు గ్రహీతలు వివిధ క్రీడాకారుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంగినపూడి బీచ్ ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు వారి సలహాలు అభిప్రాయాలను తీసుకొని ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నా మన్నారు. బీచ్ ఉత్సవాల్లో భాగంగా వేసవి శిబిరాలు, డ్రాగన్ బోట్స్ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఫిషింగ్ హార్బర్ వద్ద జల క్రీడల అకాడమీ నెలకొల్పి శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సముద్రంలో పర్యాటకులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు చేపల రకాల పై పరిశోధన చేసి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నామన్నారు. సేవింగ్ క్లబ్ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసేందుకు కషి చేస్తామన్నారు. చెన్నై బీచ్ లో వాచ్ టవర్లు ఏర్పాటు చేసి స్నానమాచారించే పర్యాటకులకు సురక్షితమైన భద్రత డ్రోన్ వ్యవస్థ ఏర్పాటుకు అధ్యయనం చేస్తున్నారని అక్కడ నెలకొల్పిన తర్వాత అదే తరహాలో మంగినపూడి బీచ్ లో కూడా రెండు కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేసేందుకు కషి చేస్తామన్నారు. అనంతరం కబడి లో అర్జున అవార్డు గ్రహీతలు నీత దాద్వే , మమతాపూరజీ, జస్విసింగ్, జల క్రీడల అర్జున అవార్డు గ్రహీత ప్రాచీ యాదవ్ తో పాటు కయా కింగ్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు బి బలరాం నాయుడు, భారత కయా కింగ్ సంఘం ప్లానింగ్ డైరెక్టర్ ఆర్ ప్రదీప్ నాయుడు, భారత ప్రభుత్వం వాణిజ్య మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దీపాలు ఠాకూర్, సే వెంచర్స్ బీచ్ గేమ్స్ ఆఫ్ ఇండియా సీఈవో యోగేష్ కుమార్, క్రీడా సంఘాల ప్రతినిధులు ఎస్ఆర్ శిల్ప, శభాష్టియన్, సిహెచ్ శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, కబడ్డీ క్రీడాకారులు మంగళ్ దేశాయ్, ఎన్ ఏ రామారావు తదితరులను మంత్రి శాప్ చైర్మన్ జిల్లా కలెక్టర్ అభినందిస్తూ శాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డికె బాలాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

సీతారామచంద్ర ఆలయ ప్రతిష్టా మహోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం కాశీగూడెంలో శ్రీ సీతారామచంద్ర ఆలయ, విగ్రహాల ప్రతిష్ట మహెూత్సవాలను శుక్ర, శనివారాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, హెూమాలు, విశేషాభిషేకాలను నిర్వహించారు. ప్రతిష్టకు విచ్చేసి భక్తులకు 3 వేల అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణానికి స్వర్గీయ వడ్లమూడి రమేష్‌బాబు స్మారకార్థం దాత వడ్లమూడి సరోజిని(యూఎస్ఏ) రూ.35 లక్షలను విరాళం అందించటంతో పాటు అన్న సమారాధన ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడం విశేషం. ఆమెకు మద్దాల జగన్, కష్ణారావు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.




తాడంకిలో శ్మశానవాటికను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ

శ్మశానవాటికల్లో సదుపాయాలు కల్పిస్తాం : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శ్మశాన వాటికలు బాగు చేయించి కనీస సౌకర్యాలు కల్పిస్తామని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శనివారం మండలంలోని తాడంకి శ్మశాన వాటిక పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్డఉతూ శ్మశానాల్లో షెల్టర్, తాగునీరు సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. అలాగే గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

వెబ్ కౌన్సెలింగ్‌పై ఎస్‌జిటిల నిరసన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఎస్‌జిటి బదిలీలు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ మండల ఐక్య ఉపాధ్యాయ సంఘాల వేదిక ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు ఎంయిఓలు ద్వారా టీచర్లను వెబ్ ఆప్షన్స్ పెట్టాలని ఒత్తిడి చేయటం తగదని అన్నారు. ఆదివారం డిఇఓ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏవీ వరలక్ష్మి, అధ్యక్షులు యం ఆరోగ్యం, ప్రధాన కార్యదర్శి పి. హరిశ్రీనివాస్, ఏపిటిఎఫ్ నాయకులు డి శ్రీనివాసరావు, మండలం లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మళ్లీ తెరపైకి నగదు బదిలీ

రేషన్‌కు నగదు బదిలీ పథకం మళ్లీ తెరపైకి వచ్చింది. గతంలో ఈ విధానం గురించి ప్రచారం జరిగినా ప్రజల నుండి వచ్చిన వ్యతిరేకతతో పాలకులు వెనక్కి తగ్గారు. ఇప్పుడు మళ్లీ ఈ అంశం తెరపైకి రావడంతో కార్డుదారులు ఆందోళన చెందుతున్నారు. వంట గ్యాస్ సిలిండర్లకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నగదు సబ్సిడీలాగానే ఇదీ తయారవుతుందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల కడపలో జరిగిన టిడిపి మహానాడులో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నగదు బదిలీ పథకం గురించి ప్రస్తావించారు. రేషన్ వద్దనుకునే కార్డుదారులకు నగదును సంబంధిత కార్డుదారుల బ్యాంక్ ఖాతాలను బదిలీ చేసే ఆలోచన చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది బియ్యం పథకానికి మంగళంపాడే చర్యననే విమర్శలు వస్తున్నాయి. ఇది పౌర సరఫరాల వ్యవస్థను నిర్వీర్యం చేయడమే అవుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేసి విస్తృతం చేయాల్సిన ప్రభుత్వం... అందుకు విరుద్ధంగా ముందుకు వెళ్లాలనుకునే ఆలోచన చేయడం ఆహార భద్రతను దెబ్బతీస్తుంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఎండియు వాహనాలను రద్దు చేయడంతో రేషన్ కోసం కార్డుదారులకు తిరుగుడు కష్టాలు మొదలయ్యాయి. ప్రభుత్వం ఇప్పటి వరకు వాహనాల ద్వారా ఇళ్ల వద్దకే సరుకులు పంపిణీ జరిగింది. కూటమి ప్రభుత్వం ఇటీవల పంపిణీ వాహనాలు (ఎండీయూ) రద్దు చేసిన నేపథ్యంలో రేషన్ షాపులకు వెళ్లి క్యూలో గంటల తరబడి నిలబడి రేషన్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్వర్ సమస్యలతో జనాలు డిపోల వద్ద గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది.



ఎప్పుడు సర్వర్ పనిచేస్తుందో? ఎప్పుడు ఆగిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఉపాధి పనులకు వెళ్లిన వారు తిరిగి 12 గంటలకు ఇళ్లకు వస్తారు. ఆ సమయానికి రేషన్ డిపో మూసివేస్తారు. వారు బియ్యం తీసుకునే అవకాశం ఉండదు. సాయంత్రం వెడితే సర్వర్ వస్తుందో రాదో తెలియటం లేదని కార్డుదారులు వాపోతున్నారు. రేషన్ కోసం వెళితే గంటల తరబడి నిలబడడం, సర్వర్ పనిచేయడం లేదని చెబుతుండడంతో మండిపడుతున్నారు. మరోవైపు వద్ధులు, వికలాంగులకు ఇళ్ల వద్దే రేషన్ ఇస్తారని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఆచరణలో అమలు జరిగేలా కనిపించడం లేదు. దీంతో సక్రమంగా రేషన్ ఇస్తారా లేదా అని వద్ధులు ఆందోళన చెందుతున్నారు. రేషన్ పంపిణీ విధానం అగమ్యగోచరంగా తయారైంది. కార్డుదారుల్లో అసంతప్తి వ్యక్తమవుతోంది. అందువల్ల ప్రభుత్వం పునరాలోచించి ఇళ్ల వద్దకే రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలి. వద్ధులు, వికలాంగుల ఇంటి వద్దకే సరుకులు చేర్చాలి. రేషన్ డిపోల వద్ద నిలబడేందుకు వీలుగా షామియానాలతోపాటు తాగడానికి మంచినీటి సదుపాయం కల్పించాలి. ప్రభుత్వం వాహనాలు రద్దు చేయడం, రేషన్‌కు బదులు డబ్బులు ఇస్తామని చెప్పడం వెనుక ప్రజా పంపిణీ వ్యవస్థను లేకుండా చేయడం అనే కుట్ర దాగి ఉందని పలువురు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం చౌక డిపోల్లో బియ్యం, పంచదార మాత్రమే ఇస్తున్నారు. కందిపప్పు, ఆయిల్, ఇతర సరుకుల పంపిణీ కూడా జరిగేలా, కేరళ రాష్ట్ర తరహాలో 14 రకాల నిత్యావసరాలను పంపిణీ చేయాల్సిన అవసరం ఉంది.

- ఎం.బి.నాథన్



కారును ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

నగర మార్కెట్లోకి టాటా 'ఆల్ న్యూ ఆల్ట్రోజ్' కారు

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : టాటా మోటార్స్ ప్రతిష్టాత్మక ఉత్పాదనలో ఒకటైన 'ఆల్ న్యూ ఆల్ట్రోజ్ కారును విజయవాడ శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీలో న్న డీలర్ జాస్పర్ షోరూమ్‌లో జాస్పర్ డైరెక్టర్ ఆఫ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.వి.సత్యనారాయణరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.సురేష్ కుమార్, శనివారం మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా జాస్పర్ జి.ఎం. సయ్యద్ ఇబ్రహీం, 'ఆల్ న్యూ ఆల్ట్రోజ్' కారును గురించి వివరిస్తూ జిఎస్ఇపి 5 స్టార్ స్టాండర్డు ఫీచర్స్ కలిగిందని, 6 ఎయిర్ బ్యాగ్స్, 90 డిగ్రీల వరకు జోర్స్ ఓపినింగ్ సదుపాయాలతో, ఆల్ట్రా వ్యూ 10.25 హెచ్ఐ డిజిటల్ క్లస్టర్ విత్ మ్యాప్యూ నావిగేషన్, ఆటోహెడ్ ల్యాంప్స్, రైన్ సెన్సింగ్ వైపర్స్, 10.25 హెచ్ ఆర్మోన్ విత్ 8 స్పీకర్లు, ఈ సెగ్మెంట్లో ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, ఇన్ఫినిటీ ఎస్ఇడి కనెక్టడ్ టైల్ ల్యాంప్స్, ఎస్ఇడి డిఆర్ఎల్స్ హెడ్ ల్యాంప్స్, ఫాగ్ ల్యాంప్స్, వైర్లెస్ ఛార్జర్, వాయిస్ అసిస్టెడ్, ఎలక్ట్రికల్ సన్రూఫ్, 360 డిగ్రీ కెమెరా సదుపాయాలు కలిగి ఉన్న పవర్ఫుల్ బిఎస్-6 ఇంజన్ కలిగి మల్టీడ్రైవ్ మోడ్, కంట్రోల్ ఐఎస్ఎస్ మోడ్ మొదలైన ఫీచర్స్ కలిగి ఉందని తెలిపారు. ఈ సెగ్మెంట్లో ఇప్పటి వరకు లేని విధంగా 'ఆల్ న్యూ ఆల్ట్రోజ్' కారును సరికొత్త విశిష్టతలతో విడుదల చేశామని 'ఆల్ న్యూ ఆల్ట్రోజ్" కారు వివిధ రంగుల్లో లభిస్తుందని తెలిపారు. ఎక్స్ షోరూమ్ ప్రారంభ ధర డీజిల్ కారు రూ.8.99 లక్షలు, పెట్రోలు కారు రూ.6.89 లక్షలకు అందుబాటులో లభిస్తాయని, అడ్వాన్స్ టెక్నాలజీ ఆటోగేర్ పెట్రోల్ వెరియంట్లో కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కస్టమర్లు, వినియోగదారులు, ఫైనాన్షియర్స్, తదితరులు పాల్గొన్నారు.

కర్రసాము భారతీయ సాంస్కృతిక యుద్ధ కళ: ఎంఎల్ఎ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కర్రసాము భారతీయ సాంస్కృతిక యుద్ధ కళ అని ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. పట్టణంలో బైపాస్ రోడ్డులో బుద్ధుని విగ్రహం వద్ద ధ్యాన్ చంద్ అకాడమీ వారి ఆధ్వర్యంలో కోచ్ మన్నెం నరేష్ మే 1 నుంచి జూన్ వరకు కర్రసాములో శిక్షణ ఇచ్చారు. శనివారంతో కర్రసాము శిక్షణ పూర్తవడంతో వారికి సర్టిఫికెట్స్ బహుమతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ కర్రసాము వీక్షించిన అనంతరం సర్టిఫికెట్లు అందజేశారు. కర్రసాము నేర్పిన నరేష్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కర్రసాము భారతీయ సాంస్కృతిక యుద్ధ కళ అని, దీనిని నేర్చుకుంటే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. కర్రసాము వస్తే ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవచ్చని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలకు ఈ యుద్ధకళ చాలా అవసరమని అన్నారు. వారిని వారు ప్రొటెక్ట్ చేసుకోవటమే కాకుండా ఇతరులను కూడా కాపాడుగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అన్నెపాగ ప్రపుల్ల శ్రీకాంత్, గోపి, తదితరులు పాల్గొన్నారు.



కర్రసాము శిక్షణలో సర్టిఫికెట్లు అందుకుంటున్న క్రీడాకారులు

పెద్ద తండాలో కిడ్నీ రోగుల ధర్నా

కృష్ణా జలాలు సరఫరా చేయాలని సిపిఎం ఆందోళన



ఆందోళన చేస్తున్న కిడ్నీ రోగులు

ప్రజాశక్తి - ఎ.కొండూరు : కిడ్నీ రోగులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ప్రభుత్వం సరఫరా చేస్తున్న కృష్ణ జలాలు గత వారం రోజులుగా నిలిచిపోవడంతో కిడ్నీ రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మండలంలోని పెద్ద తండాలో సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పి.ఆనందరావు మాట్లాడుతూ కిడ్నీ రోగాలతో మంచాలు పట్టి అలమటిస్తున్న గిరిజనుల రోదనలు ప్రభుత్వ పెద్దలకు వినిపించడం లేదని ఆరోపించారు. కృష్ణా జలాలను తాగటం వల్ల కిడ్నీ రోగులు పరిస్థితి ఎంతోకొంత మెరుగ్గానే ఉందని కృష్ణ జలాల వల్ల కిడ్నీ రోగులకు క్రియాటిన్ శాతం పెరగడం లేదని, మోకాళ్ళ నొప్పులు కీళ్ల నొప్పులు కూడా ఉండటం లేదని అన్నారు. కృష్ణా జలాల సరఫరా నిలిచిపోవడం వల్ల కిడ్నీ రోగులు తప్పనిసరి పరిస్థితులలో తాము నివసించే ప్రాంతాల్లో ఉన్న చేతిపంపుల ద్వారా వచ్చే నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారన్నారు. కృష్ణ జనాల సరఫరా విషయమై సంబంధిత అధికారులు అడిగిన సరియైన సమాధానం చెప్పడం లేదని ఇప్పటివరకు ట్రాక్టర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన వారిని అడిగితే కాంట్రాక్టర్ తమకు డబ్బులు చెల్లించడం లేదని అందువలనే తాము నీటి సరఫరాను ఆపివేసామని చెప్పున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని కిడ్నీ రోగుల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కృష్ణా జలాల సరఫరాను వెంటనే ప్రారంభించాలని ఆయన కోరారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా అయ్యే కృష్ణా జలాలు పరిశుభ్రంగా ఉండటం లేదని అలానే గ్రామాల్లో తండాలలో కృష్ణా జలాలు సరఫరా కొరకు ఏర్పాటు చేసిన సింటెక్స్ ట్యాంకులను కూడా గ్రామపంచాయతీల వారు శుభ్రం చేయడం లేదని దీనివల్ల ట్యాంకర్లలో నీరు రంగు మారుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య బిచ్చాలు, నాగరాజు, స్వరాజ్యం, పలువురు గిరిజన మహిళలు పాల్గొన్నారు

గీతాంజలి, గురుకుల విద్యార్థులకు పురస్కారాలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డులు రెడ్డిగూడెం మండలానికి 6 ప్రతిభా అవార్డులు రాగా వాటిలో 4 అవార్డులు గీతాంజలి విద్యార్థులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ జి.మల్లికార్జున రెడ్డి, కరెస్పాండెంట్ కె.కోటిరెడ్డి, తెలిపారు. విద్యార్థులు అడపా తేజస్విని 587/600, రేగల్లా చెన్నకేశవ రెడ్డి 584/600, కోసూరి రామ అఖిల్ 579/600, తుపాకుల పూజిత జయ భార్గవి 572/600 మార్కులకు వీరికి అవార్డులు దక్కాయి. ప్రతిభా అవార్డులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, పాఠశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

గురుకుల విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

మండల పరిధిలోని రంగాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయం విద్యార్థులకు రెండు ప్రతిభ అవార్డులు దక్కినట్లు ప్రిన్సిపాల్ తబిత తెలిపారు. మల్లాది ప్రవల్లిక (572), జరబల రమ్య (566)కు పాఠశాల సిబ్బంది శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.



గీతాంజలి విద్యార్థులు



గీతాంజలి విద్యార్థులు



గురుకుల విద్యార్థులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.